# తెలంగాణ వారధి
సమగ్ర తెలుగు దినపత్రిక

13.12.2025
శనివారం, హైదరాబాద్
సంపుటి: 01 సంచిక: 56
www.telanganavaradhi.com
ఎడిటర్: గంగారపు విజయ్,
బ్యూరో చీఫ్: పొలాస దిలీప్
Follow:
/telanganavaradhi











# కాంగ్రెస్ ప్రచార సునామీ

# గ్రామాల్లో ఎన్నికల సందడి

"యశస్విని-ఝాన్సి ప్రచారంతో గ్రామాల్లో వేడి పెరిగిన సర్పంచ్ పోరు"

"కాంగ్రెస్ గాలివాన పాలకుర్తి వ్యాప్తంగా — గ్రామాల్లో భారీ జన స్పందన"

"సర్పంచ్ ఎన్నికల దిశగా కాంగ్రెస్ దూకుడు —
నేతల ప్రచారానికి ప్రజల అదిరిపోయే స్పందన"

"గుర్తురు నుంచి రాంరాజ్ పల్లి వరకు... కాంగ్రెస్ ప్రచార జోరు పెరిగింది"

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారం వేగం — గ్రామాల్లో ఎన్నికల సందడి

పాలకుర్తిలో కాంగ్రెస్ జోరు: ఇంటింటికీ యశస్విని, ఝాన్సి

ఎన్నికల బరిలో 'రిమోట్' దరువు:
పాలకుర్తి గ్రామాల్లో ప్రచార హోరు

ముందడుగు వేయాలంటే కాంగ్రెస్ గెలుపు కీలకం: ఎమ్మెల్యే యశస్విని

ప్రలోభాలకు లొంగవద్దు: ఝాన్సి రాజేందర్ రెడ్డి పిలుపు











తెలంగాణ వారధి:
గ్రామపంచాయతీ ఎన్నికల వేళ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నేతల ప్రచారంతో కాసరత్తుల మయం అవుతోంది. దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు మండలాల్లో పార్టీ నేతలు ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

**రాంరాజ్ పల్లి, నిర్మలా గ్రామాల్లో ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రచారం**

దేవరుప్పుల మండలం రాంరాజ్ పల్లి, నిర్మలా గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో సమావేశమై, అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి అంటూ ఆమె పిలుపునిచ్చారు.

**పాకాల గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పర్యటన**

కొడకండ్ల మండలం పాకాల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలను కలుసుకుని ప్రచారం చేపట్టారు. గ్రామాభివృద్ధి కోసం తమ ఓటును కాంగ్రెస్ అభ్యర్థులకు అందించాలని ప్రజలను కోరారు.

**హక్య తండాలో ప్రచార జోరు**

కొడకండ్ల మండలం హక్య తండాలో కూడా సర్పంచ్ అభ్యర్థులను గెలిపించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ముందడుగు వేయాలంటే అభ్యర్థుల విజయం కీలకమని ఆమె సూచించారు.

**గుర్తురు గ్రామంలో ఎన్నికల సందడి**
**ఇద్దరు నేతల ప్రచారానికి భారీ స్పందన**

తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో ఎన్నికల వేడి మరింతగా పెరిగింది. గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎర్పుల లలిత మహేందర్ తరపున గట్టి ప్రచారం నిర్వహించారు. గ్రామ వీధుల్లో చేపట్టిన ఈ ప్రచారానికి మహిళలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహపూర్వకంగా పాల్గొన్నారు.

**ఝాన్సి రాజేందర్ రెడ్డి సందేశం**

ప్రచార సభలో మాట్లాడుతూ ఆమె—
"గ్రామ ప్రజలు ఎవరి ప్రలోభాలకు లొంగవద్దు. అభివృద్ధి దృష్ట్యా రిమోట్ గుర్తుకు ఓటు వేసి లలిత మహేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి" అని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందేశం**
**తరువాత ఎమ్మెల్యే ఇలా అన్నారు**

"గుర్తురు గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలు తెలివిగా ఓటు వేయాలి. రాబోయే సంవత్సరాల్లో గ్రామ ప్రగతికి బలమైన నాయకత్వం అవసరం. అందుకే రిమోట్ గుర్తుకు ఓటు వేయాలి" అని ప్రజలను కోరారు. గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామం మొత్తం ఎన్నికల తాకిడి మరింతగా పెరిగింది









# అభివృద్ధి పథకాలకు నాంది
# పుష్పలీల ప్రచార జోరు!




## పాలకుర్తి మార్పు కోసం కమ్మగాని పుష్పలీలప్రచారంలో జనసంద్రం!

## పాలకుర్తిలో కాంగ్రెస్ సునామీ:

## అభివృద్ధి సంకల్పంతో దూసుకుపోతున్న కమ్మగాని పుష్పలీల!

## గ్రామ భవిష్యత్తుకు పుష్పలీలే భరోసా చేతి గుర్తు వైపు ప్రజల జోరు!

**తెలంగాణ వారధి, పాలకుర్తి: పాలకుర్తి గ్రామ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గెలుపు ఎక్కడ అనే చర్చను పక్కన పెట్టి, సర్పంచ్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ ప్రచారం అద్భుతంగా, ప్రజలను కదిలించేలా ముందుకు సాగుతోంది. చేతి గుర్తును నమ్ముకొని, గ్రామ ప్రజల నడి వీధుల్లో తిరుగుతూ, వారి కష్టాలను ఆలకిస్తూ, ఒక కొత్త ఆశకు ఊపిరి పోస్తున్నారు. ఆమె విడుదల చేసిన 'అభివృద్ధి సంకల్పం' మేనిఫెస్టో, కేవలం వాగ్దానాల పత్రం కాదు, పాలకుర్తి గ్రామ భవిష్యత్తుకు వేయబోయే పటిష్టమైన పునాదిగా ప్రజలు భావిస్తున్నారు.**

**గ్రామ అభివృద్ధికి నూతన పథకం**

పుష్పలీల మేనిఫెస్టోలో స్థానిక సమస్యలకు ఇచ్చిన ప్రాధాన్యత ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తోంది. చీకట్లో ఉన్న ప్రధాన వీధుల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు హామీతో పాటు, నిత్యం గ్రామస్తులను వేధించే వీధి కుక్కలు, కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు హామీ ఇవ్వడం పట్ల మహిళలు, వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా పాతబడి, మురుగునీటితో నిండిపోయిన డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ అంశాన్ని ప్రస్తావించడం, బస్టాండ్ రోడ్ల మరమ్మత్తులపై వేగవంతమైన చర్యలు హామీ ఇవ్వడం చూస్తే, గ్రామం యొక్క మూల సమస్యలను ఆమె ఎంత లోతుగా అర్థం చేసుకున్నారో తెలుస్తోంది. నీటి సమస్య పాలకుర్తికి శాపంగా మారిన తరుణంలో, అంగడి ప్రాంతంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం మరియు నిరంతర త్రాగునీటి వసతి కల్పిస్తామనే హామీ, ప్రజలకు ఊరటనిస్తోంది. యువత కలలను సాకారం చేసే దిశగా మినీ స్టేడియం నిర్మాణ పనులు, గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అత్యాధునిక హామీలు ఆమె దూరదృష్టిని తెలియజేస్తున్నాయి. బస్టాండ్‌లో చిరు వ్యాపారులకు దుకాణాలు కట్టించి ఇవ్వడం పేదరిక నిర్మూలనకు ఆమెకున్న నిబద్ధతకు నిదర్శనం.







**సంక్షేమ పథకాల అమలుపై పటిష్టమైన భరోసా**

కేవలం స్థానిక అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాలన్నింటినీ నూటికి నూరు శాతం పాలకుర్తిలో అమలు చేస్తామని ఆమె గట్టి హామీ ఇచ్చారు. పేదలకు ఉచిత కరెంట్, గ్యాస్‌కు ₹500 సబ్సిడీ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అంశాలు సామాన్యుడికి భరోసా ఇస్తున్నాయి. రైతులకు రుణమాఫీ, ₹500 బోనస్‌తో రైతు భరోసా వంటి వాగ్దానాలు వ్యవసాయ వర్గాన్ని ఆకర్షిస్తున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ₹10 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ, వడ్డీ లేని రుణాలు వంటి హామీలు కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టం చేస్తున్నాయి.




**ప్రజల హృదయాల్లో కత్తెర గుర్తు**

"మన ఊరు... మన వాడలో... అభివృద్ధి కోసం... కత్తెర గుర్తుకే మన ఓటు" అనే కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ పిలుపు నినాదంగా మారుతోంది. "గ్రామానికి మంచి చేయడానికి నాకు అవకాశం ఇవ్వండి" అని ఆమె అత్యంత వినయంగా ప్రజలను కోరుతున్న తీరు, అహంకారం లేని నాయకత్వాన్ని ప్రతిబింబిస్తోంది. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆమె ఇచ్చిన హామీ, "అభివృద్ధికి తాను అంకితభావంతో పనిచేస్తానని" చెప్పడం, ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచింది. "అధికార పార్టీకి ఓటు వేద్దాం... అభివృద్ధికి బాటేద్దాం... అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం... హస్తం మన నేస్తం" అంటూ ఆమె ముగించిన ప్రచారం గ్రామ ప్రజల హృదయాలను తాకింది. ఈ ప్రచారంలో కనిపిస్తున్న ప్రజల స్పందన చూస్తుంటే, పాలకుర్తి చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలిచి, కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ గ్రామ అభివృద్ధికి కొత్త అధ్యాయం లిఖించడం ఖాయంగా కనిపిస్తోంది.





# సర్పంచ్ అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

- **కొమ్మనపెల్లి తండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ మంగి మంగ్య**



తెలంగాణ వారధి,తొర్రూర్:
ఈ నెల 14 జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మండలంలోని కొమ్మనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోత్ మంగి మంగ్య ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. గ్రామంలో గడప గడప తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ తన అభ్యర్థిత్వానికి మద్దతు కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుగా ఉంటానని,తమ ఆశీర్వాదంతో గెలిపిస్తే కొమ్మనపల్లి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దీనికి ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్ పాలన అవసరమని పేర్కొన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన,ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని తెలిపిన గుగులోత్ మంగి మంగ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల అభ్యర్థులు గుగులోతు రమేష్, రజిత, మౌనిక,పాద్య సంతోష్, భూక్యా మమత,ముఖ్య నాయకులు భూక్య బాసు,మోహన్,పాద్య రవి, మాజీ ఎంపీటీసీ గణేష్ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సుధా టెక్నో స్కూల్‌కి రాష్ట్ర స్థాయి స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డు

తెలంగాణ వారిధి,పాలకుర్తి,:



హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్ వేదికగా నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్‌పోలో సుధా టెక్నో స్కూల్ - పాలకుర్తి మరో రాష్ట్ర స్థాయి గౌరవాన్ని సొంతం చేసుకుంది. రూరల్ కేటగిరీలో అత్యుత్తమ విద్యా సేవలందించినందుకు స్కూల్ కరస్పాండెంట్ రాపాక విజయ్ కి రాష్ట్ర స్థాయి స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డుని ప్రియాంక అగర్వాల్ (నేషనల్ డైరెక్టర్), ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సామల మధుసూదన్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి కలిసి ప్రదానం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్యను అందించడం, ఆధునిక ఏఐ బోధనా విధానాలు, సృజనాత్మక కార్యక్రమాలు, ప్రతి విద్యార్థి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. రూరల్ విద్యలో నూతన ప్రమాణాలను సృష్టిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో సుధా టెక్నో స్కూల్ నిరంతరం ముందంజలో నిలుస్తోందని వారు ప్రశంసించారు

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ వారధి, దేవరుప్పు:
స్థానిక సంస్థల ఎన్నికల వేళ దేవరుప్పుల మండలం,బంజర గ్రామానికి చెందిన జిగరి శ్రీశైలం, ధరావత్ మంగు, ధరావత్ బీమా, ధరావత్ రవి, చింతల ఉప్పలయ్య, ధరావత్ కృష్ణ,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 10వ తరగతి స్నేహితుల నుంచి ఆర్థిక సహాయం



తెలంగాణ వారధి,పాలకుర్తి:
పాలకుర్తిలో ఘాటుగా చోటు చేసుకున్న విషాద ఘటనలో, ఈ నెల 4122025 తేదీన తాటి చెట్టు మీద నుంచి పడడంతో కమ్మగాని సరిత భర్త కమ్మగాని సోమన్న దుర్మరణం చెందాడు. ఈ ఘటన కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది.
ఈ నేపథ్యంలో, పాలకుర్తి ప్రాంతానికి చెందిన మా 10th క్లాస్ ఫ్రెండ్స్ ముందుకు వచ్చి, సోమన్న కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. బాధలో ఉన్న కుటుంబానికి కొంత ఆదరణగా నిలవాలనే నెపంతో ఈ సహాయం అందించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో Md బిపాషా, కమ్మగాని మానస, మచ్చ సునీల్, మారం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి

తెలంగాణ వారధి, పాలకుర్తి:
గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రతీ బూత్‌లో ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమీక్షించిన అధికారులు, అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు నిర్బంధం లేకుండా, ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఐ తెలిపారు. ఎన్నికలు హింసాత్మక సంఘటనలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాంతిభద్రతలను కాపాడడంలో భాగస్వాములవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## చేపూర్ గ్రామభివృద్ధి కోసం పని చేసే అవకాశం ఇవ్వండి

- **గడ్డమీది లింగం గౌడ్, ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి**



**తెలంగాణ వారధి, ఆర్మూర్:** చేపూర్ గ్రామభివృద్ధి కోసం పని చేసే అవకాశం ఇవ్వండి అంటున్న ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న గడ్డమీది లింగం గౌడ్.ఆయన మాట్లాడుతూ ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్న ప్రజలు తమ విలువైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానన్నారు. తాగునీరు, పెండింగ్ రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత వేగంగా పూర్తి చేస్తానని వాగ్దానం చేశారు. గ్రామంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల సంక్షేమమే నా తొలి ధ్యేయం అని స్పష్టం చేశారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ఒక్క కుటుంబానికైనా అందకుండా ఉండకుండా ఇంటింటికీ చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు. యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు మంచి కార్యక్రమాలు, క్రీడా ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచుతానని తెలిపారు. చేపూర్ అభివృద్ధి కోసం మీ ఒక్క ఓటు ఉంగరం గుర్తు గెలుపు కోసం మీ ఆశీర్వాదం కావాలి. ప్రజా సంక్షేమమే నా మంత్రము అని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- **జక్రాన్ పల్లి లో మార్పు నినాదం**
- **కత్తెర గుర్తుతో బండి పద్మ అభివృద్ధి పోరులో ముందుకు**



**తెలంగాణ వారధి,ఆర్మూర్:** అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటున్న నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బండి పద్మ సత్యం. కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న వారు గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి భారీ మెజారిటీతో ఆశీర్వదిస్తే, జక్రాన్ పల్లి ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా కృషి చేస్తానని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించి మౌలిక వసతుల అభివృద్ధి, వీధుల మెరుగుదల, తాగునీటి సౌకర్యాలు, శుభ్రత పనులను ప్రాధాన్యంగా తీసుకుంటానని తెలిపారు. గ్రామంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని, ఎవరికి అన్యాయం చేయకుండా అందరినీ కలుపుకొని పనిచేస్తానని బండి పద్మ స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా మంచి కార్యక్రమాలు నిర్వహించడం, గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కోసం కృషి, పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వంటి పనులను చేపడతానని పేర్కొన్నారు. జక్రాన్ పల్లి అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు మీ ఓటు అత్యంత కీలకం, మీ యీ భారీ మెజారిటీ నాకు బలం, గ్రామానికి భవిష్యత్ అని బండి పద్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బజార్ కొత్తూరును అభివృద్ధి పథంలో నడిపేది నేనే. గోపు ముత్యం



**తెలంగాణ వారధి,ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం బజార్ కొత్తూరు గ్రామ సర్పంచ్ పదవికి గోపు ముత్యం, బరిలో నిలిచి గ్రామం కోసం అభివృద్ధి ధృడ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఒక అవకాశం ఇవ్వండి అని ఆయన ప్రజలను కోరారు. రైతు కుటుంబం నుండి వచ్చిన నాయకుడిగా గ్రామ ప్రజల సమస్యలు, బాధలు, అవసరాలు తనకు బాగా తెలుసని ఆయన తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, అండతో గతంలో పనిచేసిన అనుభవం కూడా తనకు బలమని అన్నారు. గ్రామంలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి, కొత్త కార్యక్రమాలతో బజార్ కొత్తూరును ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గోపు ముత్యం, ని భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి పథానికి మద్దతు ఇవ్వనున్నట్లు గ్రామ ప్రజలు పిలుపునిచ్చారు.

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు ర్యాలీ



**తెలంగాణ వారధి,గాంధారి;** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ఆదివారం జరగబోయే రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు భాగంగా పోలీస్ సిబ్బంది మండల కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. ఎన్నికలు శాంతిభద్రతంగా జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా ఎన్నికలు జరగాలని ఈ కవాతు నిర్వహించారు. ఈ ర్యాలీలో సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్సై బి ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 1990 దశకం నాటి కథలో..

జయాపజయాలతో సంబంధం లేకుండా తెలుగులో భారీ అవకాశాలతో దూసుకుపోతున్నది మరాఠీ భామ భాగ్యశ్రీ బోర్సే. చూడముచ్చటైన అందం, చక్కటి అభినయంతో ఈ అమ్మడు యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఇటీవలే ఈ సొగసరి 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది.తాజా సమాచారం ప్రకారం భాగ్యశ్రీ బోర్సే తొలిసారి మహిళా ప్రధాన చిత్రంలో నటించనున్నట్లు తెలిసింది. 90దశకం మద్యపాన నిషేధం నాటి రోజుల్లో జరిగే కథ ఇదని, ఇందులో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడే ధీరోదాత్తురాలైన యువతిగా భాగ్యశ్రీ బోర్సే పాత్ర ఉంటుందని సమాచారం. స్వప్న సినిమాస్, వేణు ఊడుగుల సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. అయితే ఈ వార్తల్లో నిజమెంతుందో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

